గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ. ఆర్.సుభాష్ రెడ్డి

మరియు

గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ .ఎ. శంకర్ నారాయణ

ఎఫ్.సి.ఏ.ఏం.పి.నెం.264/2015 మరియు ఎఫ్.సి.ఏ.నెం.156/2015

ఉమ్మడి తీర్పు:- (న్యాయమూర్తి ఆర్. సుభాష్ రెడ్డి ద్వారా వెలువరించబడినది)

కుటుంబ న్యాయస్థానం కం-IV అదనపు జిల్లా మరియు సెషన్సు జడ్జి, విజయవాడ, ఓ.పి.నెంబరు.627/2013లో తేది. 28-10-2014న జారీ చేసిన ఉత్తర్వు వలన భాదితుడైన రెండవ దరఖాస్తుదారునిచే' కుటుంబ న్యాయ స్థానముల, చట్టం, సెక్షన్ 19 క్రింద ప్రస్తుత అప్పీలు, ఎఫ్.సి.ఏ.నెం.156/2015 దాఖలు చేయబడినది.

2. పైన చెప్పబడిన, ఉత్తర్వు ద్వారా, హిందూ వివాహ చట్టం, సెక్షన్13-బి క్రింద, పరస్పర ఒప్పుదలపై, తేది.29-08-2010న, జరుపుకున్న వారి వివాహమును రద్దు చేయమని వాది మరియు ప్రతివాదులు వేసుకున్న దరఖాస్తు కొట్టివేయబడినది.

3. ప్రస్తుత అప్పీలులో, సి.పి.సి. సెక్షన్ 151తో చదువబడు ఆర్డర్-23, రూల్ 3 క్రింద, కక్షిదారులు కుదుర్చుకున్న రాజీ షరతులకు లోబడి, విడాకులు డిక్రీని కోరుతూ ఎఫ్.సి.ఏ.ఎం.పి.నెం.264/2015 దాఖలు చేయబడినది. ఎఫ్.సి.ఏ. ఎం.పి.నెంబరు.246/2015ను బలపర్చుటకు వేసిన ప్రమాణ పత్రములులో, కుటుంబ న్యాయస్థానము, పిటిషన్ను కొట్టివేసిన తరువాత, వారు రాజీ

కుదుర్చుకున్నట్లు, మరియు రాజీ షరతులను, తేది.28-10-2014 నాటి రాజీ దస్తావేజుగా కుదించబడినదనియు, దాని ప్రకారం ప్రస్తుత ప్రతివాది, పూర్తి మరియు అంతిమ, పరిష్కారము నిమిత్తముగా ఆమె క్లెయిముగా, అప్పీలుదారునికి గత, ప్రస్తుత, మరియు భవిష్యత్తు నిర్వహణ కొరకు రూ.15,50,000/- (పదిహేను లక్షల ఏభై వేల రూపాయలు) లు సొమ్ము మొత్తం చెల్లించుటకు అంగీకరించునట్లుగా, పేర్కొనెను. మైనరు బిడ్డ యొక్క సంరక్షణ అప్పీలుదారునికి అప్పగించబడుటకు ప్రతివాది అంగీకరించెను.

4. వ్యాజ్యమును తీసుకొనబడినప్పుడు, కక్షిదారులు వ్యక్తిగతంగా హాజరైనారు, మరియు వారి సంబంధిత న్యాయవాదులచే గుర్తించబడినారు.

5. ప్రమాణ పత్రములో, ఎఫ్.సి.ఏ.ఎం.పి.నెం.264/2015ను బలపర్చుచూ పేర్కొన్న కారణముల దృష్ట్యా, అభ్యర్థించినట్లుగా పిటిషన్ అనుకూలంగా పరిష్కరించబడినది. ఆ క్రమంలో పరస్పర అంగీకారం ద్వారా, విడాకులు డిక్రీ మంజూరు చేయుచూ ఎఫ్.సి.ఏ.ఎం.పి.నెం.156/2015ను అనుకూలంగా పరిష్కరించుచూ, తేది.28-10-2014 రాజీ పత్రములోని షరతులు మరియు నిబంధనలపై, అప్పీలుదారు మరియు ప్రతివాదుల మధ్య వివాహము రద్దు చేయబడినది. రాజీ షరతులు డిక్రీలో భాగముగా ఉండవలెను. ఖర్చులకు సంబంధించి ఎలాంటి ఉత్తర్వు లేదు.

పెండింగ్ లో ఉన్న ఇతర దరఖాస్తులు ఏదైనా ఉంటే అవి ముగించబడినవి.

ఆర్. సుభాష్ రెడ్డి, న్యాయమూర్తి

ఎ. శంకర్ నారాయణ, న్యాయమూర్తి

15,జూన్ 2015.